**19-12-2022** ప్రాత:మురళి ఓంశాంతి "బాప్ దాదా" మధువనం

"మధురమైన పిల్లలూ - శివబాబా ఈ సమయంలో మీ ఎదురుగా ఉపస్థితులై ఉన్నారు, మీకు మొదట ఈ నిశ్చయం కావాలి - మమ్మల్ని చదివించేవారు స్వయం శివబాబా, ఏ దేహధారి కాదు"

ప్రశ్న:- తండ్రిని ఏ ప్రశ్నను అడగడము కూడా తండ్రిని అవమానపర్చినట్లు అవుతుంది?

జవాబు:- పిల్లలు తండ్రిని అడుగుతారు - బాబా, ఈ తనువులో మీ యొక్క ఆగమనం ఎంతవరకు ఉంటుంది లేక వినాశనం ఎప్పుడు జరుగుతుంది? బాబా అంటారు - ఇది మీరు నన్ను అవమానపర్చడము వంటిది. మీరు ఇంకా ఎన్ని రోజులు ఉంటారు అని అతిథిని అడగడము, ఇదైతే అవమానం జరిగినట్లు కదా! నేను మీకు భారముగా ఉన్నానా ఏమిటి అని అంటారు. శివబాబా ఎప్పటివరకైతే ఇక్కడ ఉంటారో - అప్పటివరకు పిల్లలైన మీకు సంతోషమే కదా, అందుకే ఇటువంటి ప్రశ్నను తండ్రిని అడగకూడదు.

ఓంశాంతి. తండ్రి కూర్చుని బ్రహ్మ ద్వారా తమ పిల్లలకు, బ్రహ్మకుమారులు మరియు కుమారీలకు అర్థం చేయిస్తారు. నిరాకారుడైన తండ్రి బ్రహ్మ ద్వారా అర్థం చేయిస్తున్నారని బ్రహ్మకుమార, కుమారీలు కూడా అర్థం చేసుకుంటారు. తండ్రి అయితే నిరాకారుడు. ఎవరికైనా సాక్షాత్కారం చేయించవలసి ఉన్నా కూడా, బ్రహ్మ శరీరాన్నే ముందు ఉంచుతాను. ఒకవేళ స్వయం యొక్క సాక్షాత్కారము కలిగిస్తే ఎవ్వరూ అర్థం చేసుకోలేరు. వారైతే ఒక బిందువు. ఇప్పుడు ఆత్మ ఎలాగైతే నక్షత్రమో, అలాగే పరమాత్మ కూడా బిందువు. ఇది బుద్ధి ద్వారా అర్థం చేసుకోవడము జరుగుతుంది. ఒకవేళ సాక్షాత్కారం జరిగినా కూడా, వస్తువైతే దానినే చూస్తారు, ఇంకే వస్తువు ఉండగలదు. తరచుగా చాలామందికి, వీరి వద్దకు వెళ్ళండి అని బ్రహ్మ యొక్క సాక్షాత్కారాన్నే చేయిస్తారు. చిన్న వస్తువును ఎవరూ అర్థం చేసుకోలేరు. బ్రహ్మ ద్వారా తండ్రి కూర్చుని అర్థం చేయిస్తారు, జ్ఞానాన్ని ఇస్తారు. వారంటారు - పిల్లలూ, నేను ఈ సాధారణ మనిషి తనువును ఆధారముగా తీసుకుంటాను. బ్రహ్మ అయితే ప్రసిద్ధమైనవారు. బాబా వీరిలో ఉన్నారని అర్థం చేసుకుంటారు. వీరు బాబా యొక్క రథము. బాబా లేకపోతే ఈ బ్రహ్మ ఎక్కడ. మరి ఈ బి.కె.లు ఎక్కడ. పిల్లలకు జ్ఞానం లభిస్తుంది. ఈ జ్ఞానాన్ని పరమపిత పరమాత్మ తప్ప ఎవ్వరూ ఇవ్వలేరని మీరు అర్థం చేసుకున్నారు. ఆ నిరాకారుడే నాలెడ్జ్ ఫుల్. ఇంద్రియాలు లేకుండా జ్ఞానాన్ని ఎలా ఇవ్వగలరు. ఈ సమయంలో బాబా ఉపస్థితులై ఉన్నారని పిల్లలకు నిశ్చయం ఏర్పడాలి. బుద్ధి చెప్తుంది, బాబా వీరిలో ప్రవేశించారు, కూర్చుని జ్ఞానము ఇస్తున్నారు. ఆ పరమపిత పరమాత్మ లేకుండా స్వర్గ వారసత్వము లభించజాలదు.

పిల్లలైన మీకు తెలుసు, భక్తి మార్గంలో పండుగలు మొదలైనవి ఏవైతే జరుపుకుంటూ ఉంటారో, అవన్నీ ఈ సమయంలోని స్మృతి చిహ్నాలే. శివ జయంతి కూడా ఈ సమయం యొక్క పండుగే. త్రిమూర్తి శివుడైన పరమపిత పరమాత్మ బ్రహ్మ ద్వారా స్థాపన చేస్తారు. శ్రీకృష్ణుడు కొత్త ప్రపంచాన్ని ఏమైనా స్థాపన చేస్తారా. బ్రాహ్మణ కులం కొనసాగుతుంది. బ్రాహ్మణులే దేవతలుగా అవుతారని వారికి తెలియదు. బ్రహ్మ యొక్క సంతానమైన మీరు బ్రాహ్మణులు. అన్ని ధర్మాలకు చెందిన మనుష్యమాత్రులు ఎవరైతే ఉన్నారో, వారికి అర్థమవుతుంది - మన గ్రేట్-గ్రేట్ గ్రాండ్ ఫాదర్ బ్రహ్మ, వారిని ఆదమ్-బీబీ లేక ఆది దేవ్, ఆది దేవి అని అంటారు. వారు కూడా శివబాబా యొక్క రచన. బాబా రచనను ఎలా రచించారు? దత్తత తీసుకున్నారు. ఇది మొదటి నంబరు విషయము. అల్ఫ్ తర్వాత బే. ఈ విషయాలను ఎవరైతే మంచి రీతిలో అర్థం చేసుకుంటారో, వారే ఉన్నత పదవిని పొందుతారు.

మనుష్యులు ఎంత ఘోర అంధకారములో ఉన్నారు అన్నది ఇప్పుడు పిల్లలైన మీరు అర్థం చేసుకుంటారు. కల్ప క్రితము కూడా ఎప్పుడైతే నిప్పు అంటుకుందో, అప్పుడు మేల్కొన్నారు. ఆ సీన్ మళ్ళీ జరుగుతుంది. తప్పకుండా జరగనున్నది. ఇతర ధర్మాల వారు ఈ విషయాలను అర్థం చేసుకోరు, పురుషార్థం కూడా చేయరు. సత్యయుగములోకైతే ఇంతమంది మనుష్యులు రాలేరు. అక్కడ చాలా కొద్దిమంది ఉంటారు, వారు సూర్యవంశములో రాజ్యము చేస్తారు. అందరూ డ్రామా బంధనంలో బంధించబడి ఉన్నారు. తండ్రి స్వయంగా అంటారు, నేను కూడా డ్రామా బంధనంలో బంధింపబడి ఉన్నాను. ఏ విషయానికైనా బదులివ్వడము, డ్రామాలో ఉంటేనే తెలియజేస్తాను. డ్రామా యొక్క రహస్యమంతటినీ ఇప్పుడే ఏమైనా చెప్తానా. నాలో కూడా పాత్ర నిశ్చితమై ఉంది. ఏ విధంగా అది ఇమర్జ్ అవుతూ ఉంటుందో, అలా మీకు అర్థం చేయిస్తూ ఉంటాను. అంతా డ్రామానుసారముగానే కొనసాగుతుంది, ఇందులో తేడా ఏమీ రాజాలదు. డ్రామాలో లేకపోతే బదులు ఇవ్వను. అంతేకానీ, ఇంకా ఇన్ని సంవత్సరాలు ఉన్నాయని

ఇప్పుడే చెప్తానని కాదు. బాబాను అడుగుతారు - బాబా, ఎంతవరకు ఈ శరీరములో ప్రయాణం చేస్తారు? వారు చెప్పరు. డ్రామాలో లేకపోతే ఏం చేయగలను. డ్రామాలో ఉంటే చెప్తాను. నేను పిల్లలైన మిమ్మల్ని చదివించడానికే వచ్చాను. నేను మీకు తండ్రిని కూడా. నీవే తల్లివి, తండ్రివి... అని మీరు పాడుతారు. అదే పాత్రను అభినయిస్తున్నాను. మీకు శిక్షణ ఇవ్వడమే నా కర్తవ్యము. నన్ను జ్ఞాన సాగరుడు, మనుష్య సృష్టికి బీజరూపుడు అని అంటారు. చైతన్య బీజమైతే అన్నీ చెప్తుంది కదా. ఈ వృక్షం గురించి మర్రి వృక్షము యొక్క ఉదాహరణ ఇవ్వడము జరుగుతుంది. మీరు చూస్తారు, దేవీ-దేవతా ధర్మం ఇప్పుడు లేదు. మిగిలిన ధర్మాలన్నీ ఉన్నాయి. ఇప్పుడు ఇవన్నీ సమాప్తమవుతాయి. మళ్ళీ తమ సమయానుసారముగా వచ్చి స్థాపన చేస్తారు. నేను దేవతా ధర్మాన్ని స్థాపన చేస్తున్నాను. ఆ ధర్మము కనుమరుగైనప్పుడు చిత్రాలు ఉంటాయి. కానీ ఇది ఎవరికీ తెలియదు - దేవీ-దేవతా ధర్మము ఎప్పుడు ఉండేది, ఎక్కడ మాయమైపోయింది. లక్ష్మీ-నారాయణుల రాజ్యం ఉండేదని కేవలం అంటారు. ఈ శాస్త్రాలు మొదలైనవన్నీ భక్తి కోసము. ద్వాపరములో కూర్చుని ఈ శాస్త్రాలు మొదలైనవి తయారుచేస్తారు. సత్యఖండంలో కేవలం దేవతలు రాజ్యం చేసేవారు. ఇది ఉన్నదే అసత్య ఖండము. అక్కడైతే ఏ పాపము జరగదు. ఇప్పుడు తండ్రి మిమ్మల్ని పుణ్యాత్మగా చేస్తున్నారు. డ్రామాలో నిశ్చితమై ఉంది. రావణ రాజ్యములోనే భక్తి, శాస్త్రాలు మొదలైనవి ప్రారంభమవుతాయి. ఈ అనాది డ్రామా యొక్క షూటింగ్ జరిగే ఉంది. ఇది ఉన్నదే అసత్యమైన ప్రపంచము. ఈశ్వరుని కోసం కూడా అసత్యాలే అసత్యాలు చెప్తారు. ఈశ్వరుడైతే ఉన్నతోన్నతమైనవారు, మనం వారిని కలవాలనుకుంటున్నాము అంటే తప్పకుండా వారి నుండి ఏదో లభిస్తుంది. తండ్రి నుండి ఏం లభిస్తుంది? వారు సర్వుల సద్గతి దాత. సర్వులను దుఃఖం నుండి విడిపిస్తారు. రావణుడు కూడా చాలా శక్తివంతుడు. అర్ధకల్పం వారి రాజ్యం నడుస్తుంది. కానీ వారు దుఃఖాన్ని ఇస్తారు, అందుకే మనుష్యులందరూ తండ్రిని స్మృతి చేస్తారు. రావణుడు మీ మొత్తం రాజధానిని లాక్కుంటాడు, అంతటి శక్తివంతుడు. ఇప్పుడు మీకు తెలిసింది - తండ్రి మనకు వారసత్వాన్ని ఇస్తారు, రావణుడు శాపాన్ని ఇస్తాడు. తండ్రి వారసత్వము ఎప్పుడు ఇస్తారో మనుష్యులకు తెలియదు. శ్రీకృష్ణుని పేరును గీతలో రాయడంతో గీతను అసత్యం చేసేసారు. ఇదే అన్నింటికన్నా పెద్ద పొరపాటు. ఈ బాబా కూడా నారాయణుడికి పక్కా భక్తునిగా ఉండేవారు, గీతను చదివేవారు. గీతను చదవకుండా ఏ పని చేసేవారు కాదు. ఎప్పుడైతే సాక్షాత్కారం జరిగిందో, అప్పుడు, తండ్రి మనకు ఈ (లక్ష్మీ-నారాయణుల) వారసత్వాన్ని ఇస్తారని నిశ్చయం ఏర్పడింది. ఇప్పుడైతే చాలా అర్థమయ్యాయి, శివబాబా అర్థం చేయిస్తూ ఉంటారు. ఎప్పుడూ ఏ శాస్త్రాన్ని చదవలేదు. బాబా వినిపిస్తూ ఉన్నారు. నేను వింటున్నానని వీరు కూడా అంటారు. ఎప్పుడైనా బాబా లేకపోతే వీరు కూడా వినిపిస్తారు. వీరిలో బాబా ఉన్నారు, అందుకే బ్రహ్మకు అంత పేరు లేదు. అజ్మేర్ లో ఒక మందిరాన్ని తయారుచేసారు, కానీ ఏమీ అర్థం చేసుకోరు. శ్రీకృష్ణుడికి మురళిని చూపించారు మరియు సరస్వతికి సితారను చూపించారు. సరస్వతిని గాడెస్ ఆఫ్ నాలెడ్జ్ అని అంటారు. గాడ్ ఆఫ్ నాలెడ్జ్ అని బ్రహ్మకు బదులుగా శ్రీకృష్ణుడిని అన్నారు. తికమకపడ్డారు.

తండ్రి కూర్చుని పిల్లలకు అర్థం చేయిస్తారు, త్రిమూర్తిలో శ్రీకృష్ణుడు అయితే లేరు. వారు ఉన్నా కానీ గుప్తముగా ఉన్నారు. రాధే-కృష్ణులే లక్ష్మీ-నారాయణులుగా అవుతారు, పరమపిత పరమాత్మ అర్థం చేయించారని కూడా ఎవ్వరికీ తెలియదు. ఇప్పుడు కూడా అర్థం చేయిస్తూ ఉంటారు. సాధు-సన్యాసులు మొదలైనవారు ఈ విషయాన్ని అర్థం చేసుకుంటే ఇక్కడ అందరూ గుమికూడతారు. కానీ డ్రామాలో ఇలా కూడా లేదు. తండ్రి అంటారు - నేను సంగమములో వచ్చి రాజయోగము నేర్పిస్తాను, ఎవరైతే పాస్ అవుతారో, వారు సూర్యవంశీయులుగా అవుతారు, ఎవరైతే ఫెయిల్ అవుతారో వారు చంద్రవంశీయులుగా అవుతారు. సూర్యవంశీయుల ప్రజలు సూర్యవంశీయులుగా అవుతారు, చంద్రవంశీయుల ప్రజలు చంద్రవంశీయులుగా అవుతారు. పిల్లలైన మీ బుద్ధిలో మొత్తం చక్రం యొక్క జ్ఞానము ఉంది. మీరు స్వదర్శన చక్రధారి బ్రాహ్మణులు. ఇది సర్వోత్తమమైన బ్రాహ్మణ కులము. మీరు సేవాధారులు. మీరు గుప్త వేషములో యోగబలముతో భారత్ ను స్వర్గముగా తయారుచేస్తారు. మీ కోసము స్వర్గం తప్పకుండా కావాలి. పాత ప్రపంచాన్ని సమాప్తం చేయవలసి ఉంటుంది. శ్రీమతముపై మీరు మీ రాజధానిని స్థాపన చేసుకుంటున్నారు. యాదవుల రాజ్యము సమాప్తం కానున్నది. పాండవులు కొత్త ప్రపంచం కోసం రాజ్య స్థాపన చేస్తున్నారు. పాత ప్రపంచానికి నిప్పు అంటుకోనున్నది. ఇంకా ఎన్ని రోజులు ఉంటాయి అన్నది కూడా అర్థం చేసుకుంటారు. చాలా కొద్ది రోజులు ఉన్నాయి. ఇంకా ఎంత సమయం ఉంది? ఇది మనం అడగలేము. మీరు ఎన్ని రోజులు ఉంటారని అతిథిని అడగడం జరుగదు. బహుశా నేను భారముగా ఉన్నానని అంటారు. శివబాబా అంటారు - నేను ఇక్కడ ఉన్నాను అంటే మీరు సంతోషంగా ఉంటారు కదా. మళ్ళీ ఎందుకు అడుగుతారు, ఎప్పటివరకు వస్తారు? అని, ఇలా అడగడము కూడా అవమానించడము వంటిది, ఇందులో కూడా సిగ్గు అనిపించాలి. ఇలా అడగడము ఎలా ఉంది అంటే, బాబా త్వరగా వెళ్ళిపోతే మంచిది, అందుకే ఇలాంటి-ఇలాంటి ప్రశ్నలు బాబాను అడగలేరు కూడా. ఇటువంటి తండ్రి అయితే ఎవరూ

ఉండరు. పిల్లలే తండ్రిని తెలుసుకున్నారు. శ్రీకృష్ణుని కోసం, వీరిలో పరమాత్మ ఉన్నారని అనరు. శ్రీకృష్ణుడే గుర్తుకొస్తూ ఉంటారు. పరమాత్మ అయితే గుర్తుకు రారు. శ్రీకృష్ణుడినే చూస్తూ ఉంటారు. శివుడిని అసలు స్మృతే చేయరు, అందుకే శివబాబాను స్మృతి చేయండి అని పిల్లలైన మీకు అర్థం చేయించడం జరిగింది. దేహాభిమానంలో ఉండకూడదు. శ్రీకృష్ణుని మహిమ తక్కువేమీ కాదు.

తండ్రి అంటారు, నేను రావడమే పరాయి దేశంలోకి, పాత శరీరములోకి రావలసి ఉంటుంది. శ్రీకృష్ణుడు అయితే రావణుడి దేశంలోకి రాలేరు. ఇప్పుడు మీకు తెలుసు, శ్రీకృష్ణుని ఆత్మ పునర్జన్మలు తీసుకుంటూ-తీసుకుంటూ ఇప్పుడు ఈ శరీరములో ఉంది. ఇది అంతిమ శరీరము. ఇదే మళ్ళీ నంబరువన్ పావన శరీరముగా అవుతుంది. ఈ విషయాలన్నీ ఇంకెవరి బుద్ధిలోకి రాలేవు. రావణుడి చిత్రము తయారుచేస్తారు కానీ రావణుడు ప్రవేశించడము అనేది ఎప్పటి నుండి జరిగిందో అర్థం చేసుకోరు. కాలుస్తూనే ఉంటారు. మరణించినట్లయితే మళ్ళీ కాల్చడము ఆపి వేయాలి, అతడు మరణించడు. ప్రతి సంవత్సరం కాలుస్తారు. ఇవన్నీ భక్తి మార్గము. తండ్రి అంటారు, నేను మిమ్మల్ని సూర్యవంశీయులుగా, చంద్రవంశీయులుగా తయారుచేసాను. మీరు మళ్ళీ శూద్రవంశీయులుగా ఎలా అయ్యారు? ఇప్పుడు మళ్ళీ మిమ్మల్ని సూర్యవంశీయులుగా, చంద్రవంశీయులుగా తయారుచేస్తున్నాను. ఇప్పుడు మీకు తెలుసు, మనం విశ్వంపై విజయం పొందుతాము, మళ్ళీ ఓటమిని పొందుతాము. ఎప్పుడైతే దేవీ-దేవతా ధర్మం ఉండేదో, అప్పుడు ఇంకే ధర్మము ఉండేది కాదు. ఇప్పుడు మళ్ళీ ఆ ధర్మం యొక్క స్థాపన జరిగితే మిగిలిన ధర్మాలన్నీ సమాప్తమవుతాయి. లక్షణాలు కూడా మీకు కనిపిస్తాయి. సైన్సు పని ఎంతగా నడుస్తుంది. సంతోషాలు కూడా జరుపుకుంటారు. ఎటువంటి విమానాలు తయారవుతాయంటే 3-4 గంటలలో లండన్ కు చేరుస్తాయి. ఈ రోజుల్లో విమానాలలో ఏనుగులు, కోతులు, కప్పలు అన్నీ వెళ్తాయి. ఇవి సుఖం కోసం కూడా ఉన్నాయి, అలాగే దుఃఖం కోసం కూడా ఉన్నాయి. అక్కడ విమానాలలో విహరిస్తారు. ఇప్పుడు మీరు ఉన్నతమైన భాగ్యము తయారుచేసుకునేందుకు వచ్చారు. మీరే దేవీ-దేవతలుగా అవుతున్నారు. స్వర్గం యొక్క పేరును గానం చేస్తారు కానీ స్వర్గం ఎప్పుడు ఉండేదో తెలియదు. స్వర్గస్థులయ్యారని అయితే అంటారు కావున తప్పకుండా ఇంతకుముందు నరకములో ఉండేవారు. కానీ మీరు నరకవాసులు అని నేరుగా అంటే వారికి కోపం వస్తుంది. ఇప్పుడు మీలో శక్తి ఉంది. మీరు చెప్పవచ్చు, మీరు పతిత-పావనుడిని పిలుస్తున్నారంటే తప్పకుండా పతితులుగా ఉన్నారు. తండ్రి అంటారు - ఇప్పుడు వృక్షము శిథిలావస్థకు చేరుకుంది. మహాభారీ యుద్ధము ప్రసిద్ధమైనది. మీకు తెలుసు, మనం రాజ్యము తీసుకునేందుకు వచ్చాము, మనం స్థాపనకు నిమిత్తులము. మున్ముందు ఈ సన్యాసులు, మహాత్ములు కూడా మీ మాటను అంగీకరిస్తారు, ఇదంతా డ్రామాలో నిశ్చితమై ఉంది. అచ్ఛా!

మధురాతి మధురమైన సికీలధే పిల్లలకు మాత-పిత బాప్ దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్ మార్నింగ్. ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. యోగబలంతో గుప్త రూపంలో భారత్ ను స్వర్గముగా తయారుచేసే సేవను చేయాలి, ఆత్మిక సేవాధారిగా అవ్వాలి.

2. మనది సర్వోత్తమ బ్రాహ్మణ కులము, మనం స్వదర్శన చక్రధారులము. ఈ నషాలో ఉండాలి. ఏ విషయములోనూ సంశయము రాకూడదు.

వరదానము:- పరమాత్మ చింతన యొక్క ఆధారముతో సదా నిశ్చింతగా ఉండే నిశ్చయబుద్ధి, నిశ్చింత భవ
ప్రపంచంవారికి ప్రతి అడుగులో చింత ఉంది మరియు పిల్లలైన మీకు ప్రతి సంకల్పంలో పరమాత్మ చింతన ఉంది, అందుకే నిశ్చింతగా ఉన్నారు. చేయించేవారు చేయిస్తూ ఉన్నారు, మీరు నిమిత్తంగా అయి చేసేవారు, సర్వుల సహయోగమనే వేలు ఉంది, అందుకే ప్రతి కార్యము సహజమవుతూ ఉంది మరియు సఫలమవుతూ ఉంది, అంతా సరిగ్గా జరుగుతూ ఉంది మరియు జరగాల్సిందే. చేయించేవారు చేయిస్తూ ఉన్నారు, మనం కేవలం నిమిత్తంగా అయి తనువు-మనసు-ధనము సఫలం చేసుకోవాలి. ఇదే చింత లేని, నిశ్చింతా స్థితి.

స్లోగన్:- సదా సంతుష్టతను అనుభవం చేయాలంటే అందరి ఆశీర్వాదాలను తీసుకుంటూ ఉండండి.